# రామమందిర నిర్మాణం కోసం స్థల పరిశీలన



రుద్రంగి, మార్చి 18, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రామాలయ నిర్మాణం కోసం శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ కోమిరే శంకర్ మాట్లాడుతూ.. రుద్రంగి గ్రామంలో శ్రీ రాముడి ఆలయం నిర్మించడానికి స్థల పరిశీలన చేసామని, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అలాగే అయ్యప్పస్వామి ఆలయం పక్కనే ఉన్న గుట్టపై ఆలయం నిర్మించేందుకు నిర్ణయించామని, ఆలయ నిర్మాణం కోసం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించి ఆలయ నిర్మాణంలో పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు



రుద్రంగి, మార్చి 18,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఒక్క నిమిషం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసి 5 నిమిషాల నిబంధన పెట్టడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారు. మొదటి రోజు 184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థుల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షల్లో బాగా రాయాలని దగ్గరలోని ఆలయాలలో విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి రోజు అనుకున్న సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రానికి రావాలని, నిర్భయంగా ప్రశాంత వాతవరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్టు అధికారులు వెల్లడించారు.

# ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



మెట్ పల్లి, మార్చి 18 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెర్ ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచి అద్భుతమైన సైన్స్ మోడల్స్ తయారు చేసి వారి ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంఈఓ చెరుకు రవీందర్ పాల్గొన్నారు సైన్స్ ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ నైపుణ్య వెలుగులోకి వస్తుందన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ఎల్లవేళలా చేస్తూ ఉండాలని ఏ విద్యార్థి ఇటువంటి మేధాశక్తి ఉందో తెలుస్తుందని రిటైర్డ్ ఎంఈఓ పేర్కొన్నారు. అనంతరం కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పుల్ల లక్ష్మి యజమాన్యం పుల్ల శ్రీరాం భూపాల్ గౌడ్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ నృత్యంలో ప్రతిభ కనబరిచి విశ్వాని

## - 'విశ్వాని'కి స్వర్ణ నంది..స్టార్ ఉమెన్ అవార్డులు

పెద్దపల్లి,మార్చి18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) శాస్త్రీయ నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట రాజధాని హైదరాబాద్ లో విజయకేతనం ఎగురవేసిన పుల్లారి విశ్వాని పెద్దపల్లి జిల్లా పేరును రాష్ట్రంలో మారుమ్రోగించింది.జయ మాధవి సేవ సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణం అశోక్ నగర్ కు చెందిన పుల్లారి విశ్వాని శాస్త్రీయ నృత్య పోటీలలో అత్యంత ప్రతిభ కనబరి స్వర్ణ నంది అవార్డు మరియు స్టార్ ఉమెన్ అవార్డులను గెల్చుకుంది.రాష్ట్ర స్థాయిలో భరతనాట్యం,శాస్త్రీయ నృత్యాలలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న పుల్లారు విశ్వాని కి పలువురు అభినందనలు తెలిపారు.ఇది గోదావరిఖని కే గర్వకారణం అని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా విశ్వాని మాట్లాడుతూ తాను చిన్న తనంనుండి భరతనాట్యం,శాస్త్రీయ నృత్యాలను ఇష్టంతోకష్టపడి,అందులో రాణించానని, ఈ విజయం వెనుక తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని,తన ఇష్టాన్ని కాదనకఉత్సాహంతో ప్రోత్సహిస్తున్న తన తల్లిదండ్రులకు జన్మదా రుణపడి ఉంటానని తెలిపింది.ఈ కార్యక్రమంలో విజయ మాధవి సేవ సాంస్కృతిక అకాడమీ ఫౌండర్ మాధవి కిషోర్,సినీ నట్టి రాగిణి,శాస్త్రీయ శాస్త్రీయ నృత్యకారిణీలు, పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు

# హాజరైన ఏఎన్ఎంలు

**- 3నెలల జీతాలు, 7 నెలల పిఆర్సి బకాయిలు అందించాలని నిరసన**

**- సెకండ్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మమత**

జగిత్యాల మార్చి18 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి ): వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు, 7నెలల పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండానే వైద్య,ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 వేల మంది ఉద్యోగులు 3 నెలలుగా జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సెకండ్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత తెలిపారు. ఎన్ హెచ్ ఎం, సెకండ్ ఏఎన్ఎంలు ,ల్యాబ్ టెక్నీషియన్లు, అన్ని క్యాడర్ల ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగాఅన్ని జిల్లాల్లో అన్ని పిహెచ్సిల్లో, గ్రామాల్లో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వర్తించామని మమత వివరించారు. విధుల్లో భాగంగా కొందరూ ఎస్సెస్సి పరీక్షా కేంద్రాల వద్ద డ్యూటీలు చేశామన్నారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ గత మూడు నెలలుగా 17వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలతో సహా చాలా రకాల క్యాడర్స్ ఉన్నాయని ఇప్పటికైనా మాకు మూడు నెలల జీతాలతో పాటు మాకు రావాల్సిన 7 నెలల పిఆర్సి బకాయిలు ఇప్పించి మా ఎన్ హెచ్ ఎం కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండానే సెకండ్ఏ ఎన్ ఎం, కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ మూడు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మమత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జీతాల కోసం మూడు నెలల నుంచి వేచి చూశామని, ఓపిక నశించి విధిలేని పరిస్థితుల్లో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించామని మమత పేర్కొన్నారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉద్యోగుల పక్షాన పడాల మమత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్




నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్ల మెజారిటీ వచ్చే విదంగా యువత అందరూ నడుం బిగించాలని బిజెపి నాయకులు ప్రజలను కోరారు..మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని. యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ అన్నారు మరోసారి మోడీ ప్రభుత్వం( ఫీర్ ఏక్ బార్ మోడీ సర్కార్) అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళాలి ప్రధానమంత్రి పథకం కింద అర్హులైన లబ్ధిదారులను కలిసి ఓటును అభ్యర్థించాలని రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో 400కు పైగా ఎంపీ సీట్లు గెలావాలని ప్రతి యువమోర్చా కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ,నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబేల్లి మండల అధ్యక్షులు కూరపాటి సాయి, నర్సంపేట యువమోర్చా ప్రధాన కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్, సామల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, యువ మోర్చా నాయకులు మండ కార్తీక్ రాజ్, చిలువేరు అన్వేష్, భవాని శంకర్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగువందల సీట్లలో విజయం సాధించి సత్తా చాటుతాం

## -మోదీ సభకు తరలిన బీజేపీ కార్యకర్తలు




పెద్దపల్లి,మార్చి18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాబోయే లోక్ సభ ఇన్నికల్లో నాలుగువందల స్థానాల్లో విజయం సాధించి తిరుగులేని శక్తిగా అవతరిస్తామని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల లో జరిగిన నరేంద్రమోదీ విజయసంకల్ప సభకు పెద్దపల్లి నుండి కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ 20లోపు స్థానాలకే పరిమితం కానుందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న సాహసోపేతమైన నిర్ణయాలే అఖండ విజయాన్ని అందించనున్నాయని స్పష్టం చేశారు.పెద్దపల్లి పార్లమెంటులో సైతం గోమాస శ్రీనివాస్ గెలుపు ఖాయమని పేర్కొన్నారు.బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ,వేల్పుల రమేష్,పిట్ట భాస్కర్,సతీష్,పిట్ట వినయ్,తదితరులు ఉన్నారు.

# హాట్ హాట్ 'హారీస్'

**- ఎన్నో పోషకాల గని హారీస్ - గుముగుమలతో నోరూరిస్తున్న వంటకం**

**- ఒకప్పుడు హైదరాబాదులోనే లభించేది ?- ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో హారీస్ లభ్యం**

**- జిల్లాలో జోరుగా కొనసాగుతున్న అమ్మకాలు**



జగిత్యాల మార్చి 18 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : రంజాన్ స్పెషల్ వంటకం హారీస్.. ఉపవాస దీక్షకులకు బలమైన ఆహారం హారీస్.. రంజాన్ నెల మొత్తం హారీస్ గుమగుమలాడుతుంది.. జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలో హారీస్ నోరూరిస్తున్నది పోషకాల గనిగా హారీస్ వంటకం నిలుస్తోంది. రంజాన్ నెల ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసం. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. సూర్యోదయానికి ముందు మితాహారం భుజించి తిరిగి సూర్యాస్తమయం అయ్యే వరకు పచ్చి నీళ్ల ముట్టుకోకుండా తమ తమ వృత్తుల్లో కొనసాగుతూ ఉపవాస దీక్షలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఉపవాస దీక్ష విరమణానంతరం ముస్లిం సోదరులు అత్యంత ఇష్టపడి ఆరగించే వంటకం హారీస్. హారీస్ పోషకాల గని అని చెప్పవచ్చు.

**పోషకాల గని హారీస్...**

ఈ వంటకం తయారీకి ఉపయోగించే దినుసులు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయి. అంతేకాకుండా ఉపవాస దీక్షలో ఉండి నీరసించి పోతున్న శరీరానికి సత్వర శక్తినిచ్చే బలమైన ఆహారం. గోధుమలు, మినపప్పు, పెసరపప్పు శనగపప్పులను గ్రైండ్ చేసి రవ్వగా మార్చి ఈ వంటకం తయారీలో వినియోగిస్తారు. వీటితో పాటు ప్రకృతి సిద్ధంగా లభించే దినుసులు లవంగాలు, యాలకులు దాల్చిన చెక్క, షాజీరా, బిర్యానీ ఆకు, అల్లం, వెల్లుల్లి, ధనియాల పొడి, ఉల్లిపాయలు, కొత్తిమీర పుదీనాలతో పాటు కారం, ఉప్పు, పసుపు, నెయ్యి, నూనెల మిశ్రమాలను ఫ్రెష్ చికెన్ కు గాని మటన్ కు గాని చేర్చి బాగా ఉడికించి ఈ ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ప్రత్యేకంగా తయారు చేసిన బట్టి అంటే బొగ్గుల పొయ్యిపై గంటలకొద్దీ ఉడికించి గుమగుమలు వెదజల్లే వరకు ఉంచి తయారు చేస్తారు. రంజాన్ నెల ప్రారంభం కంటే ముందే ఈ వంటకం తయారీకి ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటారు. రంజాన్ నెల మొదటి రోజు నుండి ఈ ఘుమఘుమల ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ఒకప్పుడు హైదరాబాదు వంటి నగరాలకు పరిమితమైన ఈ వంటకం తయారీ ప్రస్తుతం జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విరివిగా అందుబాటులోకి వచ్చింది.

**ప్రధానకూడళ్ళలోతాత్కాలిక హోటళ్లు**

జగిత్యాల జిల్లాలోని ఆయా పట్టణాలు మండల కేంద్రాల్లోని పలు కూడళ్లలో ఈ ప్రత్యేక వంటకం తయారు చేసి వినియోగదారులకు అందిస్తున్నారు. ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేక పొయ్యి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి వినియోగదారులు ఆకట్టుకునే విధంగా ఈ గుమగుమలు వంటకాన్ని తయారు చేసి విక్రయిస్తున్నారు. చికెన్, మటన్ తో రెండు రకాల ఈ ప్రత్యేక వంటకాన్ని హారీస్ ప్రియులు లొట్టలు వేసుకుంటూ మరి ఆరగిస్తున్నారు. బలవర్ధకమైన ఆహారం కావడంతో కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇష్టపడి కొనుగోలు చేసుకొని తింటుండడం విశేషం.

**హారీస్ తయారీకి స్పెషల్ మాస్టర్లు**

రంజాన్ వచ్చిందంటే హారీస్ కోసం ఎదురు చూసే వారు ఎందరో ఉన్నారు. దీని తయారీకి ప్రత్యేకంగా అనుభవం కలిగిన ఇద్దరు మాస్టర్లను ప్రత్యేకంగా నియమించి తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక ప్లేటు హారీస్ తింటే కడుపు నిండి పోతుందని, శరీరానికి సత్వర శక్తి వస్తుందని తెలిపారు.

**హారీస్ అంటే ఏంటి...?**

మటన్, చికెన్ తో హారీస్ తయారు చేస్తారు. చూసేందుకు పేస్ట్ లాగా మెత్తగా ఉంటుంది. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. గోధుమలు, నెయ్యి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, పసుపు, శనగపప్పు, మినపప్పు, వేస్తారు. ఇవే కాదు మసాలా కోసం ధనియాలు, జీలకర్ర, వాము, దాల్చిన చెక్క, యాలకులు, లవంగాలు, నల్ల మిరియాలు, కుంకుమ పువ్వు, బెల్లంతో పాటు డ్రై ఫ్రూట్స్ పిస్తా, జీడిపప్పు, అంజీరా, బాదం పప్పు వేస్తారు. గ్రేవీగా ఉండే వేడి వేడి హారీస్ చూస్తే ఎవరికైనా నోరూరిపోతుంది. దాని మీద కొత్తిమీర, ఫ్రైడ్ ఉల్లిపాయలు, నిమ్మకాయ ముక్క వేసి గార్నిష్ చేసి ఇస్తారు.

**ఎలా తయారు చేస్తారు?**

హారీస్ చేసేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గోధుమలు, పప్పులు రాత్రంతా నానబెట్టి బాగా ఉడికించుకుని పెట్టుకోవాలి. మటన్ కూడా ఖైమా లాగా చేసుకుని ఉడికించుకోవాలి. అన్ని రకాల మసాలాలు వేసిన తర్వాత గ్రేవీ మాదిరిగా రావడం కోసం బాగా ఉడికిస్తారు. ఎంత ఎక్కువగా ఉడికిస్తే రుచి అంత అద్భుతంగా ఉంటుంది. సన్నని మంట మీద ఉడికించడం వల్ల హలీమ్ వండటానికి కనీసం 6-7 గంటల సమయం పడుతుంది.

**అధిక శక్తిని ఇచ్చే హారీస్**

కేలరీలు అధికంగా ఉండే హారీస్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది తక్షణమే శరీరానికి శక్తినిస్తుంది. ఇందులోని పీచు పదార్థం కారణంగా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇందులో డ్రై ఫ్రూట్స్ చేర్చడం వల్ల శరీరానికి చాలా మేలు చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. మటన్, డ్రై ఫ్రూట్స్ ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం. అంతే కాకుండా గోధుమలు ఉపయోగించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. దీని తయారీకి ఉపయోగించే మసాలా దినుసుల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, కిడ్నీ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మధుమేహంతో బాధపడే వారికి చక్కని ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**హారీస్ ఎంతో ప్రత్యేకం**

**-మహమ్మద్ రజి, కోరుట్ల**



రంజాన్ పండుగకు హారీస్ ఎంతో ప్రత్యేకం. 30 రోజుల పాటు కఠిన ఉపవాసం ఉండే వారికి హారీస్ ఒక బలవర్ధకమైన ఆహారం. మటన్, చికెన్ లతో చేస్తారు కాబట్టి తినడానికి ఎంతో రుచికరంగా ఉంటుంది. ఒకప్పుడు హైదరాబాదులో మాత్రమే దొరికేది. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో లభిస్తుంది. మెట్ పల్లి పట్టణంలో ఎన్నో ఏళ్లుగా హారీస్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారు.

**గిరాకీ బాగుంది**

**-మొహమ్మద్ సలీమ్, హారీస్ దుకాణం నిర్వాహకులు, కోరుట్ల**

2002 నుంచి కోరుట్ల పట్టణంలో హారీస్ తయారుచేస్తూ విక్రయిస్తున్నాము. సుమారు గత 22 సంవత్సరాలుగా వినియోగదారులు మమ్మల్ని ఆదరిస్తున్నారు. ఎంతో రుచికరంగా ఉండే హారీస్ ను తినడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. కేవలం ముస్లిం మైనార్టీలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హారీస్ ను తినడానికి ఆసక్తి చూపుతున్నారు. వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్టుగా హారీస్ ను తయారు చేస్తున్నాము.

**ఇష్టంగా తింటారు**

**-హైమద్ బాయ్, మెట్ పల్లి**

రంజాన్ మాసంలో చేసే రోజా అనంతరం నిర్వహించే ఇఫ్తార్ విందులో నోరూరించే రంజాన్ వంటకాలను ఇష్టంగా తింటారు. పిండి వంటలు, శాఖాహార వంటకాలతో పాటు మాంసహార వంటకాలు ఎక్కువగా ఇష్టపడుతారు. ఖర్జూరలతో ఉపవాస దీక్షలను వదిలి ఆ తరువాత అన్ని రకాల పండ్లను అనంతరం వేడి, వేడి హలీం తింటారు. రోజంతా కఠోర దీక్షలు చేసే ముస్లింలు హారీస్ తినడంతో ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరం.



ప్రజాకలం

మంగళవారం, మార్చి 19, 2024

# బీజేపీ ప్లాన్ స్టార్ట్ అయిందా..?

తెలంగాణలో ఏం జరుగుతోంది... అందులో బీఆర్ఎస్ – బీజేపీ మధ్య ఏం జరుగుతోంది.? శుక్రవారం ప్రధాని మోదీ హైదరాబాద్ లో కాలు పెట్టగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మోదీ సభ నిర్వహిస్తే, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచే కాక ఏకంగా పార్టీ సభ్యత్వానికి రిజైన్ చేశారు. ఈ రెండు పరిణామాలకు కారణం బీజేపీయేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతే కాకుండా అటు బీఆర్ఎస్ నేతలు కవిత అరెస్టుకు కారణం బీజేపీనే అని ఆరోపిస్తుంటే, బీఆర్ఎస్ – బీఎస్పీ పొత్తును విచ్ఛిన్నం చేసే కుట్రకు బీజేపీ తెర లేపిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటన విడుదల చేయడం గమనార్హం. ఈ రెండు పరిణామాలు చూస్తుంటే తెలంగాణలో బీజేపీ దూకుడుగా ముందుకు సాగుతున్నట్లు అర్థమవుతోంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సీబీఐ, ఐటీ, ఈడీ వంటి సంస్థలను తమ ప్రత్యర్థి పార్టీల మీదకు ఉసిగొల్పడం సర్వసాధారణమేనని దేశ రాజకీయ చరిత్ర చెబుతోంది. లిక్కర్ కుంభ కోణంలో మనీ లాండరింగ్ కేసులో ఇప్పటికే ఈడీ విచారణ జరిపింది. అయితే కవిత అరెస్టు విషయంలో ఇప్పటి దాకా సంయమనం పాటించిన కేంద్ర దర్యాప్తు సంస్థలు శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత అరెస్టుకు రంగం సిద్ధం చేశాయి. అయితే ఎలాంటి దర్యాప్తు జరపవద్దని సుప్రింకోర్టు ఇచ్చిన గడువు ముగిసినందునే తాము అరెస్టు చేసినట్లు ఈడీ వర్గాలు చెబుతున్నప్పటికీ, ఢిల్లీ పెద్దల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే కవిత అరెస్టు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికార పీఠం కోల్పోవడం, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకతను కాంగ్రెస్ క్యాష్ చేసుకొని అధికార పీఠం దక్కించుకోవడం, సీఎంగా రేవంత్ రెడ్డి పాలనలోనూ, రాజకీయంగా దూకుడుగా వెళుండడంతో బీజేపీ కూడా ఆదే దూకుడుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పై ప్రజలకున్న వ్యతిరేకతను అంచనా వేయడంలో కమలం పార్టీ విఫలమయినట్లు, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో దూకుడుగా వెళ్లలేదని ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి. గత వంద రోజుల్లో జరిగిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలన్నది ఢిల్లీ పెద్దల ఆకాంక్షగా కమలం నేతలు చెబుతున్నారు. ఆ కార్యాచరణలో భాగంగానే కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్లు బీజేపీ – బీఆర్ఎస్ ల మధ్య ఎలాంటి బంధం లేదని రుజువు చేసుకునే ప్రయత్నమే కవిత అరెస్టు అన్నది రాజకీయ వర్గాల నుంచి వినవస్తోన్న మాట. బీఆర్ఎస్ – బీఎస్పీ పొత్తు వల్ల గులాబీ మళ్లీ వికసించకుండా ఉండేందుకే ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవద్దని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై బీఎస్పీ అధినేత్రి నుంచే ఒత్తిడి వచ్చినట్లు సమాచారం. పొత్తు ప్రకటన వెలువడిన వెంటనే కేసీఆర్ బీఎస్పీకి హైదరాబాద్, నాగర కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీ చేసేలా, మిగతా స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారని గులాబీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఈ క్రమంలో కమలం పార్టీనే తమ అధినేత్రిపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రంలో బీఆర్ఎస్ తో కలసి వెళ్లకుండా అడ్డుకుంటున్నట్లు చెబుతూ ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ పరిణామం కూడా సరిగ్గా బీఆర్ఎస్, బీఎస్పీకి కేటాయించిన నాగర్ కర్నూల్ నియోజక వర్గంలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగానే జరగడం మరో విశేషం.కవిత అరెస్టు గాని, బీఎస్పీతో పొత్తు విచ్ఛిన్నం కాని ఈ రెండు పరిణామాలు బీజేపీకే లాభిస్తాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట. బీఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అదే వ్యతిరేకతను తాము ఉపయోగించుకొని తెలంగాణలో ప్రత్నామ్నాయ శక్తిగా ఎదగాలన్నది కమలనాథుల ఆలోచనగా చెబుతున్నారు. బీఆర్ఎస్ ను ఖతం చేస్తే అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పార్టీలే మనుగడలో ఉంటాయి. అందుకోసం ఇప్పటి వరకు బీజేపీ– బీఆర్ఎస్ ల మధ్య దోస్తీ ఉందన్న ప్రచారానికి అడ్డుకట్ట వేయాలి. అలా వేయాలంటే కవిత అరెస్టు ద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవచ్చన్నది బీజేపీ నేతల వ్యూహంగా పరిశీలకులు చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్ ఏ మాత్రం బలపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అంటే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మద్ధతు ఉంటే బీఎస్పీ లాంటి పార్టీతో జట్టుకట్టడం కూడా ముఖ్యమని అందుకే ఢిల్లీ నుంచే ఈ పొత్తు విచ్ఛిన్నం చేసే ప్లాన్ సాగినట్లుందని అందుకే ఆర్ఎస్పీ రాజీనామా అని చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రధాని మోదీ– సీఎం రేవంత్ రెడ్డిల మొదటి సమావేశంలోనే ఈ ప్లాన్ కు బీజం పడిందా అంటే.. అవుననే రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఆ సమావేశంలోనే రెండు జాతీయ పార్టీలు తప్ప ప్రాంతీయ పార్టీలు ఉండటం సరి కాదన్న భావనలో ఇప్పటికే ఉన్న ప్రధాని మోదీతో ఆ సమావేశంలో అదే అభిప్రాయం రేవంత్ వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. ఆ క్రమంలోనే బీఆర్ఎస్ ను ఖాళీ చేసే ప్రక్రియ స్టార్ అయిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరిగా చేర్చుకుంటున్నాయని విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీలు కూడా బీఆర్ఎస్ ను ఖాళీ చేసే వ్యూహంలో ఉన్నట్లు తెలుస్తోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ రెండు పరిణామాలు చూడవచ్చని చెబుతున్నారు. అయితే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడం కేసీఆర్ కు తలకు మించిన పనే అవుతుంది. ఇప్పటికే ఒక్కక్కరుగా నేతలు కాంగ్రెస్, బీజేపీల చెంత చెరుతున్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో తాము ఆశించే స్థాయిలో సీట్లు రాకపోతే రానున్న ఐదేళ్ల పాటు పార్టీ మనుగడ అత్యంత ప్రమాదకర పరిస్థితిలో పడటం ఖాయమని గులాబీ నేతలే తమ అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పాత్ర ఎలా ఉండనుంది.. కేసీఆర్ ఏం చేయనున్నారు అన్నది మాత్రం మనం వేచి చూడాల్సిందే.

# కృష్ణాపురం మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్సీఓ అంజలి

## - విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి
## - తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్



మధిర మార్చి18(ప్రజాకలం ప్రతినిధి) మహాత్మ జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు ఆర్సిఓ అంజలి కోరారు. ఈ రోజు మధిర మండలం కృష్ణాపురం మహాత్మా జ్యోతి బాపూలే బాలుర వసతిగృహాలున్ని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పెరెంట్స్ అసోషియేసన్ జిల్లా కమిటీ మధిర మండల కమిటీ కలిసి సందర్శించారు. నిన్న వసతి గృహంలో జరిగిన విద్యార్థి అస్వస్థత సంఘటన మరియు అక్కడవున్న సమస్యల పై అర్ సి ఓ అంజలి వివరించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని , అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడవున్న ప్రతి సమస్యను సత్వరం పరిష్కారం చూపాలని కోరారు అదేవిధంగా నేటి నుండి జరుగుతున్న 10 వ తరగతి పరీక్షలను ఏటువంటి ఆందోళన చెడకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులు తో ఉత్తీర్ణ సాధించాలని , తల్లితండ్రులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు చదువుతున్న పాటశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ వసతి గృహంలో చదివే 10వ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన మొదటి ముగ్గరికి టీజీపీఏ తరుపున ప్రోత్సాహ భాహుమతి ప్రధానం చేస్తామని తెలియ జేశారు . ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి కోట లోకేష్ ,జిల్లా అధ్యక్షులు గోల్లమందల శ్రీనివాస రావు,ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు మధిర మండల కమిటీ ప్రధాన కార్యదర్శి దర్శి కిరణ్ ఉపాధ్యక్షులు కంభంపాటి రవికుమార్ కనకపుడిరాము, చవటపల్లి రవీంద్ర కుమార్, కనలపుడి సుధాకర్, కనకపుడి సునీల్ మొదలగువారు పాల్గొన్నారు.

# మధిర మండల కోఆప్షన్ సభ్యుడిగా షేక్ జాకీర్ హుస్సేన్




మధిర మార్చి 18( ప్రజా కలం ప్రతినిధి) కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ అహమద్ అలీ మరణాంతరం ఖాళీగా ఉన్న కో–ఆప్షన్ పదవికి. ఈరోజు మధిర ఎండిఓ కార్యాలయం నందు ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికల్లో మండల కో ఆప్షన్ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని ఎలక్షన్ ఆఫీసర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు జాకీర్ హుస్సేన్ కి అందజేయడం జరిగింది నిదానపురం గ్రామంలో సామాన్య రైతు కుటుంబానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారు. ఇప్పుడు నెలకొన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సామాన్య కార్యకర్తకు కూడా కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందంటానికి ఇదే నిదర్శనం.

# కమలమ్మకు నివాళులర్పించిన సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు

ఖమ్మం / తల్లాడ మార్చి 18 (ప్రజాకలం న్యూస్) : తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి



కమలమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరియు చరవని ద్వారా అన్నారుగూడెం గ్రామ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. . అదేవిధంగా కంచర్ల నాగభూషణం కుటుంబ సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో.. కంచర్ల నాగభూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

సంగారెడ్డి : జిల్లాలో సోమవారం నుంచి పదవతరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. పఠాన్ చేరు నియోజకవర్గంలో 29 పరీక్ష కేంద్రాలు వున్నాయి. 6.835 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమయ్యే పరీక్షలకు అరగంట ముందే లోపలికి అనుమతి వుంటుంది. పరీక్ష కేంద్రాల్లోకి అనుమతికి ఐదు నిమిషాల అదనపు సమయం అనుమతించారు.


# బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2024'

## -విభిన్న విభాగాలలో భారతీయ విద్యార్థులే లక్ష్యం
## -సైన్స్, టెక్నాలజీ, లాలో పీజీ స్కాలర్‌షిప్‌లు

విశాఖపట్నం , **మార్చి 18(ప్రజాకలం ప్రతినిధి):** బ్రిటీష్ కౌన్సిల్ అనేది యూకేలో విద్యావకాశాలు, సాంస్కృతిక సంబంధాల కోసం ఉన్న అంతర్జాతీయ సంస్థ. ఇది యూకే ప్రభుత్వ భాగస్వామ్యంతో గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2024 ప్రకటించింది. భారత్‌లోని విద్యార్థులకు ఈ గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2024 నుంచి యూకేలో వివిధ అధ్యయన రంగాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యయనాలను చేపట్టే అవకాశాన్ని కల్పించనుంది. యూకేలోని 25 విశ్వవిద్యాలయాలు ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ విద్యార్థులకు 26 పోస్ట్ గ్రాడ్యుయేట్ గ్రేట్ స్కాలర్‌షిప్‌లు కలవు. అందులో ఫైనాన్స్, మార్కెటింగ్, బిజినెస్, సైకాలజీ డిజైన్, హ్యూమానిటీస్, డ్యాన్స్ తదితర ఉన్నాయి. ప్రతి స్కాలర్‌షిప్ కనీసం పది వేల పౌండ్లు కలదు. ఇది యూకేలో 2024–25 విద్యా సంవత్సరానికి ఒక సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు కోసం ట్యూషన్ ఫీజు కింద చెల్లించనున్నారు. గేట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2024లో న్యాయ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో భారతీయ విద్యార్థులకు న్యాయం, న్యాయ అధ్యయనాల కోసం రెండు స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తుంది. ఈ స్కాలర్‌షిప్‌లు చట్టపరమైన రంగంలో అత్యుత్తమ కార్యక్రమాలను అందించే రెండు ఉన్నత విద్యా సంస్థలలో అందించబడతాయి. మానవ హక్కులు, ఆస్తి చట్టం, నేర న్యాయం, వాణిజ్య చట్టం తదితర వివిధ కోర్సులను అభ్యసించడానికి ఆసక్తి ఉన్న భారతీయ విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అదనంగా 2024–25 విద్యా సంవత్సరానికి నాలుగు యూకే విశ్వవిద్యాలయాలలో సైన్స్, టెక్నాలజీ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ ఇంజినీరింగ్, సైకాలజీ వంటి వివిధ రకాల సైన్స్, టెక్నాలజీ సబ్జెక్టులను కవర్ చేసే కోర్సుల కోసం భారతీయ విద్యార్థులు ఏదైనా ఉన్నత విద్యా సంస్థలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

గ్రేట్ స్కాలర్‌షిప్‌లు భారతదేశంలో యూకే విద్యను విస్తృతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం 133,237 మంది భారతీయ విద్యార్థులు యూకేలో చదువుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. గ్రేట్ స్కాలర్‌షిప్‌లు యూకే, భారతదేశం మధ్య బలమైన సంబంధాలను పెంపొందించడంతో పాటు యూకేకు భారతీయ విద్యార్థులను ఆహ్వానించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనే విశ్వవిద్యాలయాలలో ఒకదాని నుంచి ఎంట్రీ ఆఫర్‌ను పొంది ఉండాలి. సంబంధిత విశ్వవిద్యాలయం పేర్కొన్న విధంగా కోర్సు కోసం అన్ని ప్రవేశ అవసరాలను తప్పనిసరిగా తీర్చాలి. గ్రేట్ స్కాలర్‌షిప్‌ల గురించి మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి: https://www.britishcouncil.in/study-uk/scholarships/great-scholarships

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ



మధిర మార్చి 18( ప్రజా కలం ప్రతినిధి)దెందుకూరు గ్రామ వాస్తవ్యులు కొలకలూరి వెంకటేశ్వర్లు ,లేటు, మణెమ్మ వారి దంపతుల కుమారుడు కొలకలూరి బుజ్జిబాబు కళ్యాణి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దెందుకూరు గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనూష రెడ్డి కోట సాంబయ్య అయితం రమేష్ గారు చక్రవర్తి హరి దొంగర శ్రీనివాసరావు మాటూరి రామారావు పగిడిపల్లి గురుస్వామి పగిడిపల్లి మాధవరావు అరుణ పగిడిపల్లి హనుమంతరావు దోర్నాల కృష్ణ కొలకలూరి వెంకటేశ్వర్లు కోపూరి అనిల్ బొక్క పండుబాబు నంద్రు నాగార్జున్ దోర్నాల జోసెఫ్ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం




వైరా మార్చి 18 (ప్రజాకలం న్యూస్) సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకే వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఆ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం వైరా కంటి ఆసుపత్రి ఆవరణలో తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నిరుపేదలు తోర్లపాటి దాసు, మంగమ్మ అనే వృద్ధులకు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థికసాయం అందించారు. వీటిని క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, రీజినల్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకరరావు చేతులమీదుగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ క్లబ్ స్థాపించి అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న క్లబ్ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరు రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



మధిర మార్చి 18( ప్రజా కలం ప్రతినిధి ) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కమిషనర్ కళాశాల విద్య వారు నిర్వహించే రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు పోటీలకు ఎంపికయ్యారు. మధిర మండల జానపద కళారూపాలు జాతరలు అనే అంశం మీద ప్రాజెక్టును తెలుగు అధ్యాపకురాలు డా. %వా%.ఇందిర పర్యవేక్షణలో షేక్.షారుఖ్ ఖాన్, బి.సతీష్, టి .శ్యామ్, డి . శ్రీను, ఆర్.వీ.ఎం .రాజు రూపొందించగా వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏ.ఎల్. ఎన్.శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ అభినందించారు

# గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత

ఖమ్మం/ వైరా మార్చి 18 ( ప్రజా కలం న్యూస్) : సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకే వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఆ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం వైరా కంటి ఆసుపత్రి ఆవరణలో తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నిరుపేదలు తోర్లపాటి దాసు, మంగమ్మ అనే వృద్ధులకు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థికసాయం అందించారు. వీటిని క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, రీజినల్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకరరావు చేతులమీదుగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ క్లబ్ స్థాపించి అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న క్లబ్ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరు రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఎండపల్లి : మార్చి 18 ( ప్రజా కలం ప్రతినిధి) ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో సోమవారం మండల ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్యులు సముద్రాల రమేష్ గుప్తా గంప సంతోష్ రేణికుంట సతీష్ చిట్టమల్ల రమేష్ గుంత సంతోష్ యంసాని రమేష్ కాచం చంద్రశేఖర్ మల్యాల శ్రీనివాస్ సాగర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అనాధ వృద్ధులకు అండగా కళ్యాణి విద్యార్థులు

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి : బుగ్గారం మండలం కేంద్రాల్లోని కళ్యాణి అకాడమీక్ హైట్స్ పాఠశాల విద్యార్థులు సోమవారం రోజున మంచిర్యాలకు చెందిన శ్రీ





సాయి అనాధ వృద్ధాశ్రమానికి అండగా నిలిచారు .తమ వంతు సహాయంగా వృద్ధులకు ?7,000 రూపాయలు విరాళం గా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జీవన్ మాట్లాడుతూ విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి, మానవసేవే మాధవసేవా అని తెలిపారు. అదే విధంగా విరాళం అందించిన విద్యార్థులను అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యస్ సి సెల్ అధ్యక్షునికి ఘన సన్మానం

**- కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి ప్రీతం యొక్కపాత్ర ఎంతో కీలకం**

**-యస్ సెల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య**



మార్చి 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల పక్షపాతి పిలిస్తే పలికే నాయకుడు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించి నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగరా ప్రితం అన్న కృషి ఫలితంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా తేదీ 18-03-2024 రోజున కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య ,హైద్రాబాద్ లో వారి స్వహా గృహములో కలిసి పుష్ప గుచం ఇచ్చి ,శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట్ట బాబు, మండల అధికార ప్రతినిధి కందీక వీరాస్వామి,ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కొండేటి మధుకర్ లు పాల్గొనడం జరిగింది.

### ఎమ్ పి ఎలక్షన్ లలో గెలుపే ధ్యేయంగా

## బి జె పి మండల శాఖ ప్రత్యేక సమావేశం

**కార్యకర్తలకు దిషా నిర్దేశం చేసిన బిజెపి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి**

మార్చి 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామంలో బి జె పి మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ,మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ విస్తరణకు ప్రతి కార్యకర్త విస్తృత స్థాయిలో పనిచేయాలని, రాష్ట్ర జిల్లా స్థాయిలో పార్టీలో జరుగుతున్న అనేక పరిణామాలకు అనుగుణంగా మండలంలో కూడా ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందిస్తూ వివిధ పార్టీల నుండి బీజేపి లోకి రావడానికి సిద్ధంగా ఉన్న కార్యకర్తలను గుర్తించి వారిని హృదయపూర్వకంగా స్వాగతించి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, మండలంలో మరింత బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకుని రానున్న పార్లమెంటు ఎన్నికలలో మండల స్థాయిలో అత్యధిక ఓట్లను నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీకి వేయించడంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉ పాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శులు తాళ్ల పెల్లి కృష్ణమూర్తి, డోలి సతీష్, సీనియర్ నాయకులు నర్సింగరావు,మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నాంపల్లి యాకస్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పోశాల సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు చెంగల సురేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు న్యాలం సాయిలు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు గుగులోతు లక్ పతి, మైస రాజు, కత్తి రాజు, శ్రీనివాస్, శంకర్ , దూడయ్య, బాబు నార్య తదితరులు పాల్గొన్నారు.



### వేమునూర్ పంప్ హౌజ్ ను

## సందర్శించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి : మార్చి 18 ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని వేమునూరు పంప్ హౌజ్ ను సోమవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజక వర్గ ప్రాంత ప్రజలకు త్రాగు మరియు సాగు నీరు అందించే విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడంజరుగుతుందని,తాను ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తన ప్రాంత సాగు నీటి విషయాన్ని తీసుకువెళ్లడం జరిగిందని,SRSP లో నీటి మట్టం తక్కువగా ఉండటం వలన రైతులకు సాగు నీరు అందించే విషయంలో కొంత సమస్యఏర్పడటంజరుగుతుందనీ,వేమునూర్ పంప్ హౌజ్ కుమరమ్మతులు పూర్తిచేసి తిరిగి ప్రారంభించినందుకు సంబంధిత అధికారులకు అభినందనలు తెలుపుతున్నామని,గత ప్రభుత్వంలో ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు ఏనాడు రైతుల సాగు నీటి గురించి ఆలోచించలేదు,సాగు మరియు త్రాగు నీటి విషయంలో శాశ్వత పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి మాట్లాడుతామని, ఎల్లంపెల్లి మరియు కాలేశ్వరం లింక్ 2 లో కూడా తమ ప్రాంత నీటి వాట తీసుకున్న తర్వాతే పైకి నీటిని తీసుకువెళ్ళనిస్తామని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడండి

**- చీమల దండును చూసి క్రమ శిక్షణ నేర్చుకోవాలి**

**- జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్షి విద్యా రణ్య భారతీ స్వామి**



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి : పాశ్చాత్య దేశాలు కూడా మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను అధ్యయనం చేసి అనుసరిస్తున్నాయని శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్షి విద్యా రణ్య భారతీ స్వామి ( హంపి పీఠాధిపతి) అన్నారు. సోమవారం ఆయన జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని ద్వికోటి ద్వాదశ జ్యోతిర్లింగాలయంలోని బాణా లింగాల ప్రతిష్ఠా మహోత్సవాల సందర్భంగా మాట్లాడారు. గత మూడు రోజుల నుండి ఆయన ప్రత్యక్ష పర్యవేక్షణలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అలగుర్తి లక్ష్మి నారాయణ స్వామి అధ్వర్యంలో స్వయంభూ నర్మదా నది నుండి తెచ్చిన బాణ లింగాలను ప్రతిష్ట చేశారు. సోమవారం రోజున శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. పలువురు వేద పండితుల చే గత మూడు రోజులుగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హోమాలు, యాగాలు, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్షి విద్యా రణ్య భారతీ స్వామి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చీమల దండును చూసి మానవులు క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. ఎవరూ చెప్పకున్నా, ఆదేశించకున్నా చీమలు వరుస క్రమంలో పయనించడాన్ని మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దీపం వెలిగించడం, యాగాలు, ఉత్సవాలు జరుపుకోవడం, పుట్టిన రోజులు, ఇతరత్రా దినోత్సవాల గురించి వివరించారు. వాటి పద్ధతులు మార్చుకోవాలని బోధించారు. హిందూ సంస్కృతి లోనే ఇత్యాది ఉత్సవాలు జరుపుకుంటే మంచిదని ఆయన సూచించారు. మాజీ సర్పంచ్ అయిన శ్రీ సాంబ శివ నాగేశ్వరాలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి, గంజి జగన్, కటుకూరి ఆంజనేయులు, నరసాపురం రవీందర్, పెద్దనవెని రాగన్న, పలువురు ప్రముఖులు తదితరులతో పాటు, భక్తులు పాల్గొన్నారు.

### ఎం హెచ్ ఎమ్ ఉద్యోగుల జీతాల కై డైరెక్టర్ కి

# సమ్మె నోటీస్ సమర్పణ

**-20వ తేదీ వరకు జీతాలు చెల్లిస్తామని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కర్ణన్ హామీ**

**-జీతాలు చెల్లిస్తే సంతోషం లేకపోతే సమ్మె యదావిధిగా కొనసాగుతుంది**

**-ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా వెల్లడి**



మార్చి 18 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్) నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న దాదాపు 17వేల మంది ఉద్యోగులకు మూడు నెలలగా చెల్లించకుండా ఉన్న పెండింగ్ జీతాన్ని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఈనెల 22 నుండి నిరవధిక సమ్మెను చేస్తామని ఏఐటియుసి ఇచ్చిన సమ్మె నోటీస్ పై నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్, తెలంగాణ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ తో జరిగిన చర్చలు ఆశాజనకంగా జరిగాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ తెలియజేశారు . సమ్మె నోటీసుపై కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ పెండింగ్ లో ఉన్న వేతనాలను ఈనెల 20 తారీకు వరకు చెల్లించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. 20వ తారీకు వరకు జీతాలు చెల్లిస్తే సంతోషమని లేనిపక్షంలో 22వ తేదీ నుండి సమ్మె యధా విధంగా కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. నేషనల్ హెల్త్ మిషన్లకు కేంద్ర ,ప్రభుత్వం నుండి రావాల్సిన 380 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్ తో సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించాలని ఆయన కమిషనర్ కోరారు. మార్చి 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని నేటికి కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల్ని విడుదల చేయకుండా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వమైనా దీనిని సరిచేసి కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. డైరెక్టర్ చెప్పిన ప్రకారం ఈ నెల 20వ తేదీ లోపు జీతాలు వస్తే సంతోషమని లేని పక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు వారు వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగులు జీతాలు లేనందు వల్ల అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, పెట్రోల్ , నిత్యావసర వస్తువుల కొనుగోలుకు అనేక అవస్థలను అనుభవిస్తున్నారని వారు కమిషనర్ కు వివరించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ జీతాలు చెల్లించే విషయంలో కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని జీతాల పై జరిగే పోరాటానికి ఎన్నికల కొడు కు ఇలాంటి సంబంధం లేదని వారు ఈ సందర్భంగా కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రెండవ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, రెండవ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, ప్రధాన కార్యదర్శి బి శ్యామల, కోశాధికారి జే పద్మ , రాష్ట్ర కార్యదర్శులు జ్యోతి, పీ.పద్మ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి, డిప్యూటీ కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్ , రాష్ట్ర ఎన్ హెచ్ ఎం వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, ఆయుష్ ప్రెసిడెంట్ సంగారెడ్డి జిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఎన్నికలు ఏకగ్రీవం

**- నూతన అధ్యక్షునిగా ధర్మపురి నందకుమార్**



మెట్ పల్లి, మర్చి 18 (ప్రజాకలం ప్రతినిధి) :మెట్పల్లి పట్టణ 18 వ వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సమావేశం సర్వసభ్య సమావేశం గౌరవ సలహాదారుల సమక్షంలో నూతన అధ్యక్షులుగా ధర్మపురి నందకుమార్,ఉపాధ్యక్షులు గోలి సుధాకర్,కార్యదర్శి సంబారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుంటుక అనిల్, కోశాధికారి గా గుంటుక శ్యామ్, ముఖ్య గౌరవ సలహాదారులుగా కట్టుకం గంగారం, డాక్టర్ రాజా రత్నాకర్, మచ్చ తుకారం, రేణిగుంట వెంకటేష్ ,ఎలిగేటి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా కట్టే కోలా నరేందర్, అల్లే రవి, మిట్టపల్లి సాయి, చేన్న సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరిని సంఘ సభ్యులు అభినందించి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**-పెద్దపల్లి సీఐ ఆర్ కృష్ణ**



పెద్దపల్లి,మార్చి18:(ప్లజాకలం జిల్లాప్రతినిధి) పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభమైన దృష్ట్యా జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి సీఐ ఆర్.కృష్ణ తెలిపారు.ఏసీపీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద తమ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని,పరీక్ష కేంద్రాల సమీపంలో ఎవరు కూడా ఉండకూడదని,పరీక్ష కేంద్రాలలోనికి మొబైల్ ఫోన్ లు తీసుకో కూడదని,పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు పరీక్ష ముగిసే వరకు మూసివేయాలని,లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ బందోబస్తు కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మణ్ రావు,మల్లేష్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ

పెద్దపల్లి,మార్చి 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రంజాన్ పండుగ పురస్కరించుకొని



నిరుపేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేయడం జరిగిందని సఫా బైతుల్ మాల్ ప్రతినిధులు జనాబ్ లియాఖత్ అలీ ఖాన్, ముఫ్తీ రషీద్ సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు తమ ఎస్బీఎం సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం కుల మతం తేడా లేకుండా వాళ్ళ అవసరాలను బట్టి సహాయం చేస్తున్నామని,నిరుపేద వితంతువులు, నిస్సాహయులైన వృద్ధులకు నెల నెలా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, అల్లాహ కృపవల్ల ఈ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల గుర్తులను సిబ్బంది చే తొలగించిన కమిషనర్ జోనా

**-ఎలక్షన్ కోడ్ వచ్చినందున ఏ ఒక్క పార్టీ గుర్తు మున్సిపల్ పరిధిలో కనబడకుడదు**

**-మున్సిపల్ ఆర్ ఐ శ్రవణ్ కుమార్, కమిషనర్ జోనా**



మార్చి 18 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఉన్న పార్టీ గుర్తులను మున్సిపాలిటీ సిబ్బందితో తొలగించిన మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా. వర్ధన్నపేట పట్టణ కేంద్రములో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, పోస్టర్లు,గోడల మీద వాల్ రైటింగ్ మరియు జెండాలను తొలగించడం కోసం గాను గత రెండు రోజుల నుండి రెండు టీమ్ లను వేసి పని చూపించడం జరుగుతుంది. ఇప్పటి వరకు మొత్తం 77 రకాల పార్టీ గుర్తులను తొలగించడం జరిగింది. రాజకీయ నాయకుల విగ్రహాన్ని కూడా క్లాత్ తో మూసివేయడం జరిగింది. మరి ఇంకా కొన్ని ఉన్నాయి రెప్పటి కళ్ల తీసివేయడం జరుగుతుంది. అని మున్సిపల్ కమీషనర్ తెలియడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కార్యక్రమములో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో అశోక్ నగర్ గ్రామ వీధులు..

**రాత్రి సమయంలో ఆ వీధులలో కాలినడకన వెళ్లాలంటే భయబ్రాంతులకు గురవుతున్న బాటసారులు...**

ఖానాపూర్ మండలం ప్రజాకలం ప్రతినిది : ప్రజా ప్రతి నిధుల పాలన లేక అవస్థలు ఎదుర్కొంటున్న స్థానికులు, పట్టించుకోని ప్రత్యేక అధికారి, కార్యదర్శి.. గత కొన్ని రోజుల నుండి అశోక్ నగర్ గ్రామంలో చీకటి పడితే వీధి లైట్స్ వెలగడం లేదని




కనీసం ఏ అధికారి ఆ వీధిలైట్ల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు. ఏ పక్క నుండి వచ్చి ఏ శునకం వచ్చి కాటేస్తోందనని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వచ్చిపోయే వాహనాల వెల్తురే వీధిలైట్లుగా మలుచుకుంటున్న గ్రామ ప్రజలు త్వరగా వీధిలైట్లు మరమ్మత్తు చేయించి వీధిలైట్లు వెలిగేటట్టు చూడాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు...


Estd. 1959
ST. PIUS X HIGH SCHOOL
Ramnagar, Hyderabad – 500 020.
(A unit of the Society of Catechist Sisters of St.Ann)
ST. PIUS X HIGH SCHOOL RAMNAGAR, HYD-20
LOVE
JOY
SERVICE
ADMISSIONS
are now open for
Registrations!
Educational Journey of Excellence
65 years of Academic Excellence
WELCOME
ST. PIUS X HIGH SCHOOL
SALIENT FEATURES
Well-furnished Class Rooms
Spacious Playground
Digital Classes
E-Library
Computer Labs
Science Labs
Arts & Crafts
Sports & Games
Dance & Music
040-27615646
stpiusxh.school@yahoo.com | stpiusxhschoolramnagar.org



## బ్లాక్ బికినీలో మైండ్ బ్లాక్ చేసిన దిశా

దిశా పటానీ తన అభిమానులను ఎప్పుడూ తనదైన ఫ్యాషన్ సెన్స్ తో ఆశ్చర్యపరుస్తుంది. కెల్విన్ క్లెయిన్ ప్రకటనలలో బోల్డ్ లుక్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్లలో స్టన్నర్ గా నిలుస్తుంది. పోటీలో ఎదురే లేని స్టన్నింగ్ డ్రెస్సింగ్ స్టైల్‌తో పదికి పది స్కోర్ చేయడం తనకే చెల్లింది. ఇటీవల సిద్ధార్థ్ మల్హోత్రా - రాశి ఖన్నాతో కలిసి నటించిన యోధా ప్రమోషన్స్ లో దిశా కనిపించింది. ఈ సందర్భంగా బోల్డ్ డ్రెస్ లో మరోసారి ఫోజులిచ్చింది. దిశా బ్యాక్‌లెస్ వైట్ గౌన్ వెబ్‌లో సునామీని సృష్టించింది. ఇప్పుడు మరోసారి దిశా పటానీ తన కొత్త ఫోటోషూట్ ని షేర్ చేయగా ఇది క్షణాల్లో అంతర్జాలం లోకి దూసుకెళ్లింది. ఈసారి బ్లాక్ డ్రెస్ లో దిశా ఎంతో హాట్ గా కనిపించింది. బ్లాక్ టూ పీస్ లో కనిపించిన దిశా సొగసైన శరీరం, భంగిమ ఎక్స్ ప్రెషన్స్ పరంగా అద్భుతంగా కనిపించింది. దిశా అందమైన రూపాన్ని చూసి అభిమానులుమంత్రముగ్ధులయ్యారు.ప్రస్తుతంఈ ఫోటోషూట్ అంతర్జాలంలో దూసుకెళుతోంది.కెరీర్ మ్యాటర్‌కి వస్తే..యోధాకు పాజిటివ్ సమీక్షలు వచ్చాయి. తదుపరి ప్రభాస్ నటిస్తున్న భారీ మల్టీ-స్టారర్ కల్కి 2898 ADలో కూడాదిశా కనిపిస్తుంది. ఇప్పటికే విదేశాలలో ప్రభాస్‌తో రొమాంటిక్ పాటను చిత్రీకరించినప్పటి ఫోటోల లీకయ్యాయి. ఆన్ లొకేషన్ నుంచి కొన్ని ఫోటోలను దిశా షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఇక బాలీవుడ్ లో జయాపజయాలతో సంబంధం లేకుండా లక్షలాదిగా సోషల్ మీడియాల్లో ఫాలోవర్స్ ని సంపాదించింది. దిశా బాలీవుడ్ తో పాటు, సౌత్ లోను పాపులారిటీ పెంచుకుంటోంది.



## బ్రిటీష్ మహారాణిలా ఉన్నావు

అవును.. అందాల రాశీ ఎలిజబెత్ టేలర్ లా.. బ్రిటీష్ మహారాణిలా కనిపిస్తోంది కదూ? ఈ రెట్రో లుక్ చూడగానే బోయ్స్ వ్వావ్ అనకుండా ఉండలేరు. ఒకప్పటి రాణుల రాజసం దర్పం రాశీలో కనిపిస్తోంది. తాజాగా రాశీ షేర్ చేసిన ఫోటోషూట్ లో తన లుక్ గురించి తనే ఒక వ్యాఖ్యను కూడా జోడించింది. విత్ ఏ సైడ్ ఆఫ్ ఓల్డ్ హాలీవుడ్ గ్లామ్.. అనే కొటేషన్ ని దీనికి అటాచ్ చేసింది. అంటే తన రూపం పాత హాలీవుడ్ గ్లామర్ క్వీన్స్ స్ఫూర్తితో తీర్చిదిద్దినది అని నిజాయితీగా అంగీకరించింది. దానికి తగ్గట్టుగానే రాశీ ఫోటోషూట్ ని డిజైన్ చేసారు ఫోటోగ్రాఫర్. అయితే రాశీకి తెలియని విషయం ఏమంటే.. తనను ఒక యాంగిల్ లో చూస్తుంటే టైటానిక్ షిప్ లో యువ రాణిలా కనిపిస్తోంది. ఒకవేళ అదే టైటానిక్ షిప్ పై కేట్ విన్ స్లెట్ కి స్వయంగా ఒక సిస్టర్ ఉండి ఉంటే అది రాశీలా ఉంటుంది అని కూడా గెస్ చేస్తున్నారు బోయ్స్. ఏది ఏమైనా రాశీ అందచందాలకు ఫిదా కని వారే లేరు. ప్రస్తుతం ఈ అందమైన డిజైనర్ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. రాశీ ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటిస్తోంది. సౌత్ వైపు ఇప్పట్లో వచ్చేట్టు కనిపించడం లేదు. రాశీ యోధ చిత్రంలో నటించింది. సాగర్ ఆంబ్రే - పుష్కర్ ఓజా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మించారు. సిద్ధార్థ్ మల్హోత్రా - రాశి ఖన్నాతో పాటు, ఈ చిత్రంలో దిశా పటాని కూడా నటించారు. మార్చి 15న థియేటర్లలోకి విడుదలైంది.

## హీరోగా టాలీవుడ్ యాంకర్.. మళ్ళీ ఇన్నాళ్ళకు

నేచురల్ స్టార్ నాని ఆర్జేగా చేస్తూ మూవీలో హీరోగా మారి ప్రస్తుతం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నాడు. అలాగే తమిళంలో శివకార్తికేయన్ కూడా ఆర్జే నుంచి టెలివిజన్ యాంకర్ గా మారి తరువాత నటుడిగా మారి ఇప్పుడు సక్సెస్ ఫుల్ హీరోగా దూసుకుపోతున్నాడు. వీరి బాటలోనే ప్రదీప్ కూడా ఆర్జే స్థాయి నుంచి బుల్లితెరపై నెంబర్ వన్ యాంకర్ స్థాయికి ఎదిగాడు. అన్ని ఛానల్స్ లో గేమ్ షోలు, డాన్స్ షోలు, ఈవెంట్స్ చేస్తూ ఫుల్ బిజీగా ఫేమ్ అందుకున్నాడు. ఆర్జేగా కెరియర్ స్టార్ట్ చేసిన ప్రదీప్ తరువాత సినిమాలలో చిన్న చిన్న క్యారెక్టర్స్ చేస్తూ నటుడిగా మారాడు. నెక్స్ట్ యాంకర్ గా బుల్లితెరపై సక్సెస్ అయ్యాడు. నటుడిగా అప్పుడప్పుడు సిల్వర్ స్క్రీన్ పై మెరుస్తూ ఉన్న ప్రదీప్ కి హీరోగా బ్రేక్ ఇచ్చింది మాత్రం 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే మూవీ. లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ సినిమాతో హీరోగా మారి సక్సెస్ అందుకున్న కూడా ప్రదీప్ యాంకర్ గానే కొనసాగుతున్నాడు. ఆ మూవీ సక్సెస్ తర్వాత హీరోగా చాలా అవకాశాలు వచ్చిన సెలక్టివ్ గా తనకి సెట్ అయ్యే కథలు మాత్రమే చేయాలని ప్రదీప్ లాంగ్ గ్యాప్ తీసుకున్నారు. మరల మూడేళ్ళ తర్వాత ఇప్పుడు కొత్త ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ కూడా సైలెంట్ గా కంప్లీట్ చేసేసాడంట. త్వరలో ఈ సినిమా సందడి స్టార్ట్ కాబోతోందని తెలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ తో సినిమా గురించి రివీల్ చేసే ఛాన్స్ ఉంది. అలాగే సమ్మర్ కానుకగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారంట. రిలీజ్ డేట్ ఎప్పుడనేది కూడా త్వరలో కన్ఫర్మ్ చేసే అవకాశం ఉందని టాక్. ప్రస్తుతం మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని సమాచారం. బుల్లితెరపై కూడా ప్రదీప్ ఈ మధ్యలో గతంలో కనిపించినంత ఎక్కువగా హైలెట్ కావడం లేదు. అక్కడ కూడా రొటీన్ షోలు ఎక్కువ కావడంతో చాలా వరకు తగ్గించేశాడు. ఇక కొత్తగా ట్రై చేయాలని వెండితెరపై హీరోగా కూడా తనకంటూ బ్రాండ్ క్రియేట్ చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాడు. రాబోయే సినిమా కానీ హిట్ అయితే ప్రదీప్ కి మరిన్ని అవకాశాలు క్యూ కడతాయని చెప్పొచ్చు. అలాగే పెద్ద బ్యానర్స్ కూడా ప్రదీప్ మీద ప్రత్యేకంగా ఫోకస్ చేసే అవకాశం ఉందని టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తోన్న మాట.



## ఆ హీరో తొలి ప్రయత్నంపై ఏమంటున్నాడంటే?

తెలుగు వాడైన విశాల్ కోలీవుడ్ జర్నీ గురించి తెలిసిందే. అక్కడ స్టార్ హీరోలతో పోటీ పడుతోన్న ఏకైక తెలుగు హీరో విశాల్ కావడం విశేషం. తమిళ మార్కెట్ కోసం ఇప్పుడున్న తెలుగు హీరోలంతా ఎంతో ప్రయత్నిస్తున్నా! విశాల్ మాత్రం వాళ్ల కే పోటీగా దూసుకెళ్లిపోతున్నాడు. ఇప్పటివరకూ ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని సొంతం చేసుకున్నాడు. ఆ చిత్రాల్ని అనువాద రూపంలో సొంత భాషలోకి తీసుకొచ్చి సక్సెస్ అయ్యాడు. ఇక డిటెక్టివ్ -2 సినిమాతో దర్శకుడిగా కూడా పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. మిస్కిన్ దర్శకత్వం వహించిన డిటెక్టివ్ మంచి విజయం సాధించడంతో ఇప్పుడా చిత్రానికి కొనసాగింపు రూపొందుతుంది. అయితే కెప్టెన్ బాధ్యతల నుంచి మిస్కిన్ స్కిప్ కొట్టడంతో నేరుగా విశాల్ రంగంలోకి దిగాడు. తాజాగా ఈ సినిమాని ఉద్దేశించి ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టాడు విశాల్. ఇండస్ట్రీలో 25 కల ఇది. ఇప్పుడే ప్రయాణం మొదలైంది. నేను జీవితంలో ఎలా ఉండాలను కుంటున్నానో నా మొదటి ఆలోచన ఇప్పుడు నిజమైంది. నా కెరీర్ లో సవాల్ తో కూడుకున్న బాధ్యత ఇది. డిటెక్టివ్-2 కోసం లండన్ బయల్దేరాం. అజర్ బైజాన్ మూలాల్లో షూటింగ్ జరుపుతాం. ఈ ప్రయాణం గురించి మాటల్లో చెప్పలేకపోతున్నాను. పడిన కష్టం ఎప్పుడూ వృద్ధా కాదంటూ నా తండ్రి చెబుతుం టారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఇదే మాట చెబుతారు. వాళ్లిద్దర్నీ ఎప్పటికీ మర్చిపోలేను. ఇప్పటివరకూ నటుడిగా కొనసాగాను. ఇప్పుడు దర్శకుడిగా నా ప్రయా ణాన్ని ప్రేక్షకులు అశీర్వదిస్తారని ఆశిస్తున్నాను. నా కల ఇంత తొందరగా నేరవేరుతున్నందకు మిస్కిన్ సర్ కి ప్రత్యేక ధన్యవాదాలు. రీల్ లైఫ్ అయినా..రియల్ లైఫ్ అయినా ఎవరి బిడ్డను అనాథగా విడిచి పెట్టను. గమ్యం చేరేలా చేస్తాను సార్ అని అన్నాడు. వాస్తవానికి ఈ సీక్వెల్ ని కూడా మిస్కిన్ తెరకెక్కించాలి. కానీ ఆయన తప్పుకోవడంతో ఆ బాధ్యతలు విశాల్ తీసుకున్నాడు. కథ మాత్రం మిస్కిన్ అందించినట్లు తెలుస్తోంది.



## స్విమ్ షూట్ లో హంస అందాల జాతర!

హంసానందిని నాలుగేళ్లగా అవకాశాల కోసం ఎంత సీరియస్ ప్రయత్నాల్లో ఉందో తెలిసిందే. మునుపటి అందాన్ని సొంతం చేసుకుని హంసలో అందం ఏమాత్రం తరిగిపోలేదనడానికి ఎన్నో షూటో షూట్లతో ప్రూవ్ చేసింది. మునుపటి కంటే రెట్టించిన ఉత్సాహంతో ఇన్ స్టాలో యాక్టివ్ గా కొనసాగుతుంది. తన లో హాట్ అప్పిరియన్స్ ని ఎప్పటికప్పుడు హైలైట్ చేస్తూనే ఉంది. కానీ అమ్మడికి మాత్రం అవకాశాలు రానట్లే కనిపిస్తుంది. కనుచూప మేర ఎక్కడా ఫలానా ప్రాజెక్ట్ కోసం పరిశీలనలో ఉన్నట్లు గాసిప్ కూడా తెరపైకి రావడం లేదు. అంటే హంసానందినికి అవకాశాలకి ఎంత దూరంగా ఉందో ఊహించొచ్చు. చివరిగా అమ్మడు పంతం సినిమాలో నటించింది. ఆ తర్వాత వెండి తెరపై మెరిసింది లేదు. అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత ఇన్ స్టాలో యాక్టివ్ అయినా..తెలిసిన దర్శక-నిర్మాతల ద్వారా ప్రయత్నాలు చేసినా ఇంతవరకూ ఒక్క ఛాన్స్ కూడా రాలేదు. వెబ్ సిరీస్ లు..టీవీషోలు లాంటివి ఏవైనా చేస్తుందా? అంటే అక్కడా అవకాశాలు రానట్టే కనిపిస్తుంది. టీవీ షోలకు ఛాన్సెస్ ఉన్నా అమ్మడు నటిగా...ఐటం భామగానే కనిపించాలనే ఆసక్తి తో టీవీ రంగం వైపు ప్రయత్నించి ఉండకపోవచ్చని తెలుస్తుంది. మరి ఈ ఫేజ్ ని దాటి హంస అవకాశాలు అందుకుం టుందా? ఆమె కోసమంటూ ఛాన్సులు ఇవ్వడానికి ఎవరైనా ముందుకొస్తారా? అన్నది చూడాలి. ఇలా ప్రయత్నాలు చేస్తున్నా అవకాశాలు రాకపోయినా ఇన్ స్టాలో మాత్రం నిత్యం వెలుగుతూనే ఉంది. తనదైన హాట్ అప్పిరియన్స్ తో కుర్రాళ్లను అలరిస్తూనే ఉంది. తాజాగా అమ్మడు స్విమ్మింగ్ పూ లో స్విమ్ షూట్ ఫోటోని షేర్ చేసింది. తడిసిన అందాలతో అమ్మడు కిల్లర్ లుక్ కి ఫిదా చేస్తుంది. హంస అందానికి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే అన్నిపిస్తుంది. ఈ ఫోటోని ఉద్దేశించి అమ్మడు ఓ కొంటె కామెంట్ కూడా విసరింది. నేను ఇలా ఉన్నాను అంటే నా కళ్లు మీమ్మల్నే వెతుకుతుంటాయి అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానుల కామెంట్లలోనూ అంతే ఉత్సాహం కనిపిస్తుంది.



## మళ్లీ క్వీన్ అతడితో జత కడుతోందా?

బాలీవుడ్ క్వీన్ కంగనకు సరైన సక్సెస్ పడ చాలా కాలమవుతోంది. కంగన మార్క్ హిట్ ఎక్కడా అని భూతద్దం వేసి వెతకాల్సిన సన్నివేశం ఉంది. క్వీన్.. తను వెడ్స్ మను తర్వాత ఆ రేంజ్ హిట్ ఎక్కడా కనిపించలేదు. మణికర్ణిక లాంటి హిస్టారికల్ ప్రయత్నం చేసినప్పటికీ అది మంచి ప్రయత్నంగానే కనిపించింది తప్ప కాసులు అంతగా రాబట్టలేదు. ఇక మిగతా సినిమాల సంగతైతే చెప్పాల్సిన పనిలేదు. అన్ని సినిమా వసూళ్లు కలుపుకుంటే 100 కోట్లు కూడా ఉండవు. ఒక్కో సినిమా 4 కోట్లు...ఐదు కోట్లు అంటే 10 కోట్ల లోపే వసూళు కనిపిస్తున్నాయి. ఆ రకంగా కంగన కెరీర్ మూడు-నాలుగేళ్లగా మరితం డౌన్ ఫాల్ లోనే కనిపిస్తుంది. మధ్యలో తమిళ దర్శకుడు ఏ.ఎల్ విజయ్ తో తలైవి అంటూ ఓ ప్రయత్నం చేసింది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత బయోపిక్ తలైవిగా తెచ్చింది కానీ సక్సెస్ అవ్వలేదు. ఆ తర్వాత రిలీజ్ అయిన సినిమాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి పోటీ పడి ఫెయిలైనవే. అయితే అదే కాంబినేషన్ ఇప్పుడు మరో సినిమా చేస్తున్నట్లు ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ గా మారింది. ఏ.ఎల్ విజయ్ దర్శకత్వంలో మాధవన్ హీరోగా ఓ సినిమా తెరకెక్కుతోందిట. ఇందులో హీరోయిన్ గా కంగన ఎంపికైందంటూ ప్రచారం సాగుతోంది. ఆ సినిమాకి ఇంకా టైటిల్ పెట్టలేదు. సినిమా మాత్రం ఆన్ సెట్స్ లోనే ఉందని తెలిసింది. సినిమాలో హీరోయిన్ పాత్ర కూడా పవర్ ఫుల్ గా ఉండటంతో దర్శకుడు కంగనని అప్రోచ్ అవ్వడంతో ఆమె కూడా పాత్ర నచ్చి ఒకే చెప్పినట్లు సమాచారం.దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని సమాచారం. ప్రస్తుతం కంగన ఎమర్జెన్సీ చిత్రంలో నటిస్తో న్న సంగతి తెలిసిందే. కంగన స్వీయా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఈ సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. దీంతో కంగన విజయ్ ప్రాజెక్ట్ కి సైన్ చేసినట్లు తెలుస్తోంది. హిందీలో మాత్రం కొత్త ప్రాజెక్ట్ లు వేటికి సైన్ చేయలేదు. అలాగే అమ్మడు ఇటీవల బీజేపీ పార్టీలో కూడా చేరినట్లు తెలుస్తోంది.





## ఆయన్ని ఏమైనా అంటే ఊరుకోను

ఇలియానా డి క్రూజ్ ఇటీవలే బిడ్డకు తల్లి అయిన సంగతి తెలిసిందే. విదేశీ బోయ్ ఫ్రెండ్ మైఖేల్ డోలన్ తో అనుబంధంలో జన్మించిన మగబిడ్డ కోవా పీనిక్స్ డోలన్ తమ ఇంట అవధుల్లేని ఆనందానికి కారణం అయ్యాడని ఇలియానా మురిసిపోతోంది. ప్రసవానంతర జీవితంలో ఎదురయ్యే సవాళ్లను .. భాగస్వామి మైఖేల్‌తో తన బంధం, అతడి నుంచి సపోర్ట్ ఎలాంటిదో కూడా ఇలియానా చర్చించింది. గత ఇబ్బందులను అధిగమించిన తనకు తన కుటుంబానికి డోలన్ అండగా నిలిచాడని కితాబిచ్చేసింది. 2023లో ఇలియానా డిక్రూజ్ - మైఖేల్ డోలన్ తమ మొదటి మగబిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్‌ను ప్రపంచంలోకి స్వాగతించారు. అప్పటి నుండి మాతృత్వంలో సరిగమల గురించి తన అభిమానులతో ఇల్లీ అప్‌డేట్‌లను పంచుకుంటోంది. ప్రస్తుతం తన భాగస్వామి మైఖేల్ .. బిడ్డ కోవాతో కలిసి అమెరికాలో నివసిస్తున్న ఇలియానా తాను గర్భధారణ సమయంలో తిరిగి నటనను కొనసాగించాలని మొదట అనుకున్నానని, అయితే కొన్ని సమస్యల వల్ల విరామం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించింది. తన గర్భధారణ సమయంలో నిరంతరం మద్దతునిచ్చినందుకు తన తల్లికి, మైఖేల్ కు కృతజ్ఞతలు తెలిపింది. తన ప్రసవానంతర డిప్రెషన్ గురించి నిక్కచ్చిగా మాట్లాడిన ఇలియానా.. ఈ దశ ఉంటుందని స్త్రీని ఏదీ సిద్ధం చేయలేదని తన అనుభవాన్ని చెప్పింది. తమ మధ్య మూడో వ్యక్తి వల్ల మేఖేల్ ని కోల్పోతున్నానని కూడా ఇలియానా అంది. మే 2023లో పెళ్లి జరిగే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా.. ఇలియానా ఆ సీక్రెట్ గురించి ప్రస్థావించలేదు. పబ్లిక్ స్క్రూటినీతో గత ప్రతికూల అనుభవాలను ప్రస్థావిస్తూ.. తన సంబంధాన్ని బహిరంగంగా చర్చించడానికి సంకోచించానని అంగీకరించింది. నా గురించి చెప్పే వాటిని నేను మేనేజ్ చేయగలను. కానీ నా భాగస్వామి లేదా నా కుటుంబం గురించి చెత్తగా మాట్లాడటం నాకు సౌకర్యం అనిపించదు! అని అసహనం వ్యక్తం చేసింది. మైఖేల్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ.. అతడు ఎంతో మనోహరమైన వ్యక్తి అని అన్నారు. అతడి నుంచి అద్భుతమైన మద్దతు లభించిందని తెలిపింది. మైఖేల్‌ని కలవడం నా అదృష్టం. అతడు నా సినిమాల పాటల గురించి తెలుసుకుని, పాటలో సాహిత్యాన్ని కూడా తెలుసుకుని మరీ అతడు పరిచయం పెంచుకోవడం ఆసక్తిగా అనిపించిందని ఇలియానా తెలిపింది. మొత్తానికి ఇలియానాను బాగా అర్థం చేసుకున్న ప్రియుడు మైఖేల్ అని ఇప్పుడు అందరికీ అర్థమవుతోంది. ఆయన గురించి ఇలియానా ఇప్పుడిప్పుడే మనసు విప్పి మాట్లాడుతోంది.



## నేరేడు పళ్లు నీ నీలాల కళ్లు నేరేడు పళ్లు..

నేరేడు పళ్లు.. అంటూ ఒక ప్రముఖ సినీకవి శ్రీయ అందమైన కళ్లను చూసి పాట రాసాడు. ఆ పాట ఆ ఆల్బమ్ కే హైలైట్ గా నిలిచింది. వెంకటేష్ 'సుభాష్ చంద్రబోస్' చిత్రంలో నేరేడు కళ్లతో శ్రీయ ఎంతగా కవ్వించిందో అభిమానులు మరువలేనిది. నేరేడు పళ్లు నీ నీలాల కళ్లు.. నీ రాక కోసం కంటున్నాయి కలలు! అంటూ అందమైన మెలోడీని అందించిన ఆ రచయిత జాతీయ అవార్డ్ గ్రహీత సుద్దాల అశోక్ తేజ. అదంతా గతం అనుకుంటే వర్తమానంలో శ్రీయ అవే కళ్లు కుర్రకారును వెంటాడుతూనే ఉన్నాయి. క్రీడాకారుడు ఆంద్రూ కోశ్చీవ్ ని పెళ్లాడిన శ్రీయ ఒక చక్కని ఆడ బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కూతురికి రాధ అనే అందమైన పేరును కూడా పెట్టుకుంది. ఇకపోతే తన భర్తతో కలిసి పబ్లిక్ వేదికలపై ఎలాంటి భేషజం లేకుండా సరసమాడే శ్రీయ తనలోని బోల్డ్ యాంగిల్ ని ఎప్పటికీ విడిచిపెట్టడం లేదు. ఇప్పుడు అందమైన చీరలో అంతే అందంగా నేరుడు కళ్లను తిప్పుతూ ఫోటోల కోసం ఫోజులిచ్చింది. పింక్ ఛమ్కీల బ్లౌజు, దానికి కాంబినేషన్ గా లైట్ పింక్ శారీని ధరించిన శ్రీయ క్రీగంటి చూపులతో గుచ్చేస్తోంది. డిజైనర్ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నేరేడు కళ్లతో సూటిగా చూస్తూ చంపేస్తోంది. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ వెబ్ లో వైరల్ గా దూసుకుపోతోంది. శ్రీయ ఇటీవల వెబ్ సిరీస్ లపైనా దృష్టి సారించిందని తెలుస్తోంది. కబ్జా- మ్యూజిక్ స్కూల్ తర్వాత సినిమా ఛాన్సులు తగ్గాయి. అటుపై షోటైమ్ అనే ఓటీటీ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత వెబ్ సిరీస్ లపై పూర్తిగా దృష్టి సారిస్తోందని సమాచారం.

# తెలంగాణలో మారిన రాజకీయ చిత్రం, ప్రజల తీర్పు ఎటువైపో?




హైదరాబాద్ : కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికలతో పాటు ఏపీ సహా 5 రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ను శనివారం ప్రకటించింది. మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ పొలిటికల్ హీట్ నెలకొనగా.. ఈసీ ప్రకటనతో ఇక అసలైన ఎన్నికల హడావుడి మొదలు కానుంది. ఈ క్రమంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారంపై ఫుల్ గా ఫోకస్ చేస్తున్నాయి. ఓటరన్నను ప్రసన్నం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ప్రజలతో మమేకమవుతూ.. ఎక్కువ ఓట్లు రాబట్టుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాయి. కాగా, తెలంగాణలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పదేళ్ల బీఆర్ఎస్ అధికారానికి ఫుల్ స్టాప్ పెడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం 'హస్త'గతం చేసుకుంది. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికల్లో ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరి ప్రస్తుతం పార్టీల బలాబలాలు, పరిస్థితులను ఓసారి పరిశీలిస్తే..తెలంగాణలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 64 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎంగా డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి శుక్రవారంతో వంద రోజుల పాలన పూర్తి చేసుకున్నారు. తొలి రోజే 'ప్రగతి భవన్' గేట్లను తొలగించి.. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా వాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని స్పష్టం చేసిన సీఎం.. ఆ దిశగా అడుగులు వేశారు. 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి వాటిని తొలి రెండు రోజుల్లోనే అమలు చేశారు. ఆ తర్వాత 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించారు. ఓవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూనే.. మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్ ఎక్కువగా దృష్టి పెట్టారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ తనదైన రీతిలో పాలనను గాడిన పెడుతున్నారు.ఓ వైపు పాలనపై దృష్టి సారిస్తూనే.. ఇటు లోక్ సభ సమరానికి పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న క్రమంలో ఇప్పుడు మరింత ఫోకస్ తో 17 ఎంపీ స్థానాల్లోనూ కాంగ్రెస్ ను గెలుపు తీరాలకు చేర్చేలా వ్యూహాలు రచిస్తున్నారు. వంద రోజుల్లో తాము చేసిన మంచిని ప్రజలకు వివరిస్తూ ఎక్కువ ఎంపీ స్థానాలు కైవసం చేసుకునేలా సభల్లోని ప్రచారాల్లో కొత్త పంథాతో ముందుకు వెళ్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం.. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లోనూ కచ్చితంగా రిపీట్ అయ్యేలా ఫోకస్ చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలకు పరిమితమైంది. అయితే, లోక్ సభ ఎన్నికల్లో గెలుపుతో మళ్లీ సత్తా చాటాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించారు. గెలిచే అవకాశాలున్న వారికే ఈసారి ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారు. ఈసారి బీఎస్పీతో పొత్తు పెట్టుకుని కేసీఆర్ లోక్ సభ ఎన్నికలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీకి 2 సీట్లు కేటాయించారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీల అమల్లో లోపాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. రైతు రుణమాఫీ, ఇతర హామీలను అమలు చేయాలనే డిమాండ్ ను బలంగా వినిపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారాన్ని ప్రతిపక్షాలపై కక్ష తీర్చుకోవాలనే ఉపయోగిస్తుందని ఆరోపిస్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించి మళ్లీ పుంజుకోవాలని భావిస్తోన్న గులాబీ పార్టీ ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి.అటు, బీజేపీ సైతం తెలంగాణ లోక్ సభ ఎన్నికలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. 17 స్థానాల్లో 10 స్థానాలకు పైగా విజయం సాధించేలా ఆ పార్టీ అధిష్టానం రాష్ట్ర నేతలకు దిశా నిర్దేశం చేసింది. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించి కమలం శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపారు. ప్రధాని మోదీ సైతం శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. ఎక్కువ ఎంపీ స్థానాల్లో విజయం సాధించేలా బీజేపీ అభిమానులు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 3 రోజులు ప్రధాని తెలంగాణలోనే పర్యటించనున్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన, బీఆర్ఎస్ హయాంలో వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గెలుపు వ్యూహాలు రచిస్తున్నారు. ఓ దశలో లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉంటుందనే రాజకీయ విశ్లేషకుల భావన. మరి ఈసారి లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఎన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పూలాభిషేకం



మధిర : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలో కార్పొరేషన్లు ఏర్పరచడంపై అన్ని కులాలవారు హర్షం వ్యక్తం చేశారు.ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ప్రకటించిన సందర్భంగా ఈరోజు మధిర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి,మరియు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కచిత్రపటాలకుప్రముఖ వ్యాపారవేత్తలు రంగావెంకటేశ్వర్లు, కోన జనార్ధన్ లు పూలాభిషేకం చేస్తూప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్పొరేషన్లు ఏర్పడడం వలన ఆర్యవైశ్యుల కులాలకు చెందిన వెనుకబడిన విద్యార్థులకు యువకులకు మహిళలకు పెద్ద ఎత్తున లాభం చేకూరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగా అప్పారావు, మిరియాల వెంకటరమణగుప్తా,మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, నాళ్ల శ్రీనివాసరావు,రంగా శ్రీనివాస్ ,వేముల తిరుపతి రావు, పల్లపోతుల ప్రసాద్, వనమా కిరణ్, కురివెళ్ల కృష్ణ, ఈరుకుల్ల సురేష్, కోన నరసింహారావు,సందీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ లో కవిత పాత్ర....



హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడంతో రాజకీయవర్గాల్లో సంచలనం అయింది. ఈ లిక్కర్ కేసు ఇప్పటిది కాదు. రెండున్నరేళ్ల నుంచి ఉంది. నెలల తరబడి జైల్లో మగ్గుతున్న నిందితులు ఉన్నారు. సౌత్ లాబీ నుంచి దాదాపుగా అందరూ అప్రూవర్ అయ్యారు. ఒక్క కవిత మాత్రమే నిందితురాలిగా ఉన్నారు. చాలా రోజులుగా నోటీసులు ఇస్తున్నా సుప్రీంకోర్టులో ఉన్న పిటిషన్ ను కారణంగా చూపించి విచారణకు హాజరు కావడం లేదు. హఠాత్తుగా ఆమెను అరెస్టు చేయడం రాజకీయంగా పెను సంచలనమే. అసలు ఈ లిక్కర్ స్కామ్ ఏమిటి ? అందులో కవిత పాత్రమేటి? ఢిల్లీలో మద్యం పాలసీ విధానాన్ని మార్చాలనుకున్న కేజ్రీవాల్ ప్రభుత్వం .. మద్యం దుకాణాలకు సంబంధించి ముందుగా ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేసింది. ఢిల్లీ ఎక్సైజ్ కమిషనర్ ఆధ్వర్యంలో ముగ్గురితో కమిటి వేసిన ప్రభుత్వం .. ఎక్స్‌పర్ట్ కమిటి సిఫార్సులపై మళ్లీ ముగ్గురు మంత్రులతో కమిటీ నియమించారు. చాలా కాలంగా ప్రభుత్వ హయాంలో ఉన్న రిటైల్ మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పాలని ఈ కమిటీ సిఫారసు చేసింది. ఫిబ్రవరి 2021లో ఏర్పాటయిన మంత్రుల కమిటీ మార్చి 2021లో ఇచ్చిన నివేదికను ఢిల్లీ మంత్రివర్గం ఓకే చేసింది. ఢిల్లీలో మద్యం అమ్మకాలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని ప్రభుత్వం వేసిన కమిటీ సిఫార్సు చేసింది. ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులు కేటాయించడం ద్వారా ప్రభుత్వ ఆదాయం రూ.9500 కోట్లు పెరుగుతుందని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించారు. ఢిల్లీలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి కావాలి. అందుకే ఢిల్లీ క్యాబినెట్ ఓకే చేసిన కొత్త లిక్కర్ పాలసీని ఢిల్లీ ఎల్జీకి పంపింది ప్రభుత్వం. దాదాపు నాలుగు నెలలు పెండింగ్ పెట్టిన తరువాత 2021 నవంబర్‌లో కొత్త పాలసీకి ఢ్లీ లెఫ్టనెంట్ గవర్నర్ ఓకే చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణాలకు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ అనుమతి తప్పనిసరి అని లెఫ్టినెంట్ గవర్నర్ స్పష్టం చేశారు. కొత్త ఎక్సైజ్ పాలసీకి అనుగుణంగా ఢిల్లీలో తెరుచుకున్న 849 మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. కొత్త లిక్కర్ పాలసీ ద్వారా ధరల విషయంలో ప్రైవేటు వ్యాపారులు స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం ఇచ్చారు. తెల్లవారుజామున 3గంటల వరకు షాపులు తెరిచి ఉంచేందుకు వీలు కల్పించారు. ఇక కొత్త లిక్కర్ పాలసీ ద్వారా మద్యం హోమ్ డెలివరీ చేసేందుకు అవకాశం ఇచ్చారు. 2022 ఏప్రిల్‌లో నరేష్ కుమార్ ఢిల్లీ చీఫ్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరగానే లిక్కర్ పాలసీని క్షుణ్ణంగా స్టడీ చేసిన నరేష్ కుమార్..లిక్కర్ పాలసీ రూపకల్పనలోనే అవకతవకలు జరిగాయని... మద్యం దుకాణాల కేటాయింపులోనూ తప్పులు జరిగినట్లు గుర్తించా?. కొత్త లిక్కర్ పాలసీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకూరేలా విధానపరమైన మార్పులు చేసినట్లు ఢిల్లీ సీఎస్ నివేదిక రూపొందించారు. దీన్ని లెఫ్టనెంట్ గవర్నర్‌కు సమర్పించారు. ఢిల్లీ చీఫ్ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ఆధారంగా లెఫ్టనెంట్ గవర్నర్ ఈ ఏడాది జులైలో సీబీఐ విచారణకు ఆదేశించారు. ఓ వైపు చీఫ్ సక్రెటరీ నివేదిక రూపొందిస్తున్న సమయంలోనే లిక్కర్ పాలసీని రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది ఢిల్లీ ప్రభుత్వం. తాము ఆశించిన స్థాయిలో ప్రభుత్వ ఆదాయం పెరగడం లేదని అందుకే కొత్త పాలసీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తొలి త్రైమాసికానికి బడ్జెట్ అంచనాల కన్నా దాదాపు 35శాతం తక్కువ ఆదాయం వచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించింది. మద్యం దుకాణాల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని.. మద్యం దుకాణాల కేటాయింపులో నిబంధనలకు విరుద్ధంగా గుత్తాధిపత్యం కనిపించిందని సీబీఐ గుర్తించింది. మద్యం పాలసీలో మార్పులు చేస్తూ ఢిల్లీ ఉపముఖ్యమంత్రి సిసోడియా ప్రభుత్వానికి 145కోట్ల రూపాయల నష్టం చేశారని గుర్తించారు. మద్యం వ్యాపారులు ప్రభుత్వానికి కట్టాల్సిన రూ.145 కోట్ల రూపాయలను కోవిడ్ పేరుతో ఏకపక్షంగా ప్రభుత్వం మాఫీ చేసిందని సీబీఐ కేసు పెట్టింది. ప్రతీ బీర్ కేస్‌కు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఇంపోర్ట్ డ్యూటీని ప్రభుత్వం మాఫీ చేసిందని.. ఎల్-1 కేటగిరి లైసెన్సుల జారీలో లంచాలు తీసుకుని పర్మిషన్‌లు ఇచ్చారని ఆరోపణలు చేశారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అనుచరుడు దినేష్ అరోరా కంపెనీకి ఒక మద్యం వ్యాపారి కోటి రూపాయలు తరలించినట్లు గుర్తించిన సీబీఐ.. రిటైల్ వెండర్లకు క్రెడిట్ నోట్లు జారీచేయడం ద్వారా లంచాలు ఇచ్చినట్లు తేల్చారు. మనిష్ సిసోడియా అనుచరులు దినేష్ అరోరా, అమిత్ అరోరా, అర్జున్ పాండేలు ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించినట్లు గుర్తించారు. ఢిల్లీ మద్యం విధానంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అసలైన పెట్టుబడిదారు అని.. ఆమె బినామీగా వ్యవహరించిన అరుణ్ పిళ్లై తన వాంగ్మూలంలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారని ఈడీ అనుబంధ చార్జిషీట్‌లో పేర్కొంది. రూ.100 కోట్ల కిక్‌బ్యాక్‌ల గురించి కవితకు తెలుసని పిళ్లై అంగీకరించారని తెలిపింది. సౌత్ గ్రూప్ (శరత్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాఘవ మాగుంట, కె.కవిత తరఫున ప్రాతినిధ్యం వహించిన అరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబు)తో కలిసి మనీశ్ సిసోడియా, ఇతర ఆప్ నేతల ప్రతినిధి విజయ్‌నాయర్ ఈ కుట్ర చేశారని వివరించింది. మద్యం విధానం రూపకల్పనకు ముందు, తర్వాత కూడా విజయ్‌నాయర్‌తో కవిత పలుసార్లు సమావేశమయ్యారు. సమీర్ మహేంద్రు వాంగ్మూలం ప్రకారం.. తన వెనక ఎవరున్నారో చెప్పాలని అడగ్గా తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత అని సమీర్‌కు అరుణ్ పిళ్లై వెల్లడించారు. 2022 తొలినాళ్లలో హైదరాబాద్‌లోని కవిత నివాసంలో జరిగిన సమావేశంలో ఆమెతోపాటు సమీర్ మహేంద్రు, శరత్, అరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, కవిత భర్త అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్‌పిళ్లై తన కుటుంబ సభ్యుడితో సమానమని, అతడితో కలసి వ్యాపారం చేస్తున్నామని, తమ వ్యాపారాన్ని భారీగా ముందుకుతీసుకెళ్లాలని భావిస్తున్నామని సమీర్‌కు కవిత తెలిపారు. ఈ సమయంలోనే ఇండోస్పిరిట్స్ ఎల్1 దరఖాస్తు సమస్యపై కవిత ఆరా తీశారు. రూ.100 కోట్ల ముడుపులకు బదులుగా కవితకు ఇండోస్పిరిట్స్‌లో వాటా ఇవ్వడంపై.. ఆమెకు, ఆప్ నేతలకు మధ్య అవగాహన/ఒప్పందం ఉందని అరుణ్ పిళ్లై తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. ఆ సౌత్ గ్రూపులో మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాఘవ మాగుంట, శరత్‌రెడ్డి, కె.కవిత ప్రముఖ వ్యక్తులని తెలిపింది. ఈ సౌత్‌గ్రూపునకు ప్రతినిధులుగా అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లై, బుచ్చిబాబు వ్యవహరించారని తెలిపింది. రూ.100 కోట్ల కిక్‌బ్యాక్‌లు బదిలీ చేయడానికి విజయ్ నాయర్, దినేశ్ అరోరాలతో కలిసి అభిషేక్ బోయినపల్లి కుట్ర చేశారని పేర్కొంది. ఢిల్లీ మద్యం వ్యాపారంలో వచ్చిన సొమ్ముతో సదరు వ్యక్తులు హైదరాబాద్‌లో ప్రాపర్టీలు కొన్నారని ఈడీ పేర్కొంది. ఫీనిక్స్ శ్రీహరితో కలిసి కవిత భర్త అనిల్, బుచ్చిబాబు హైదరాబాద్‌లో ప్రాపర్టీలు కొన్నారని తెలిపారు.

# ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం...



వైరా : స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని, నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని, గత సంవత్సరం ఐసెట్ ఫలితాలలో సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన మంచి కంటి ధనుష రాష్ట్రస్థాయి ర్యాంకు (94.98/100) సాధించిందని అదే రకంగా అనేకమంది విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో మంచిర్యాంకు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, లింగారావు, మజీద్, వేణు, రాము, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి




పెద్దపల్లి : భారత ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని,దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటు కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల 2024కు షెడ్యూల్ విడుదల చేసిందని,దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు.దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని,మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని,కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు.ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని,24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు,నాయకులకు సంబంధించిన హోర్డింగులు,నాయకుల ఫోటోలు,వాల్ రైటింగ్స్ తొలగించాలని,48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు,ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని,ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు,ఫ్లెక్సీలు,ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్,జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు.రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు,సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని,ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు.ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు,మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని,ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు.ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని,సదరు జప్తు పై ఎక్కడ ఆపిల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు.రాజకీయ పార్టీలు,అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు.శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు.ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,అందులో అవసరమైన మేర సిబ్బంది,వసతులు కల్పించాలని అన్నారు.అనుభవజ్ఞులైన అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారీ హనుమా నాయక్,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాన్,ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్ర

## - జేడి సుమన్,హైకోర్టు న్యాయవాది



మెట్ పల్లి: రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసిందనీ హై కోర్టు న్యాయవాది జేడీ సుమన్ అన్నారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ పై విచారణ జరుగుతు క్రమంలో ఈడి అరెస్టు చేయడం పైగా వారెంట్ లేకుండా కవితని ఎలా అరెస్ట్ చేస్తారని ఆయన మండిపడ్డారు.

2004 నుంచి 2014 మధ్య CBI సంస్థ 72 మంది పొలిటికల్ లీడర్ల పై విచారణ చేపడితే అందులో 43 మంది అంటే 54% ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు ఉన్నారు. అదే సంస్థ 2014 నుండి 2022 మధ్య పెట్టిన కేసుల్లో 95% విచారణలు కేవలం ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల మీదనే జరిగాయి.అలాగే ED సంస్థ కూడా 2014 కి ముందు వరకు ప్రతిపక్ష నాయకుల మీద పెట్టిన కేసులు 54% ఉంటే 2014 నుండి ఇప్పటివరకు అది 95% ఉంది అంటే కేవలం దేశంలో ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ED,CBI లను వాడుకుంటుంది అనడానికి నిజామాబాద్ మాజీ ఎంపి ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ నిదర్శనమని అన్నారు. అదాని,సుజన చౌదరి,సీఎం రమేష్, హిమంతు బిశ్వాస్ లకు సబంధించిన CBI,ED రైడ్స్ చేసినా కేసులు ఏమయ్యాయని ప్రశ్నించారు బిజెపిలో చేరితే కోర్టుకు సంబంధం లేకుండా అన్ని కేసులు మాఫీ అయినట్టేనా అని విమర్శించారు.అలాగే దేశంలో ఆర్థిక నేరగాళ్లను బీజేపీ పెంచి పోషించింది అని విజయ్ మాల్యా వివిధ బ్యాంక్ లలో 9000 కోట్ల రూపాయలు మోసం చేసి దేశం నుండి పారిపోయి విదేశాల్లో జల్సా జీవితాన్ని అనుభవిస్తున్నది బిజెపి అండతోని కాదా అని ప్రశ్నించారు. ఆయనకుకోర్టు ధిక్కరణ కేసులో కోర్టు నాలుగు నెలలు జైలు శిక్ష వేస్తే ఒక్కరోజు కూడా జైలులో లేడనీ గుర్తు చేశాడు. అలాగే ఐపీఎల్ స్కాం లో నిందితుడు లలిత్ మోడీ,వివిధ బ్యాంక్ లల్లో 14వేల కోట్ల రూపాయలు టోకరా వేసిన నీరవ్ మోడీలు బ్రిటన్ పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను మోడీ ప్రభుత్వం కట్టడి చేయలేదు విమర్శించారు.ఆర్థిక నేరగాళ్లు మాత్రమే కాకుండా ప్రస్తుత పార్లమెంట్ లో ఉన్న మన పార్లమెంట్ సభ్యులు 40% మంది అనగా దాదాపు 306 మంది సభ్యులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వాళ్ళలో 194 మంది మీద చాలా సీరియస్ కేసులు ఉన్నాయని వాళ్ళని ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు..ఈ మధ్య మోడీ పరివార్ సభ్యుడైన బ్రిష్ భూషణ్ శరణ్ సింగ్ మీడియా సాక్షిగా నేను ఒకరిని హత్య చేసిన అని చెప్పిన కూడా ఆయనకు శిక్ష లేదు,మెడల్స్ తో దేశానికి పేరు తీసుకు వచ్చిన మహిళ రేజ్లర్స్ బ్రీష్ భూషణ్ మమ్మలని వేధిస్తున్నారు అని చెప్పి నిరసనలు చేపట్టిన ఇప్పటి వరకు ఆయన కేసు నమోదు కాలేదు ఏ శిక్ష వేయలేదు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లను,రాజకీయ నేరగల్లని ఎందరినో పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం పూర్తిగా నిరాధారమైన ఆరోపణలతో నిందలు వేసి కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

బేషరతుగా కవితను విడుదల చేయాలని ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్యం కు మంచిది కాదని,దేశ ప్రజలకు వ్యవస్థల మీద చట్టాల మీద నమ్మకం పోతుంది అని అన్నారు.